ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 21, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

# అమ్మవారి కటాక్షం అందరి పై ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ఆషాఢ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి. అమ్మవారికటాక్షం అందరిపైఉండాలనీ రాష్ట్ర ప్రభుతవ్వవిప్ఆది శ్రీనివాస్పేర్కొన్నారు. ఆషాఢమాసంబ ోనా లఉత్సవాలస ందర్భంగా వేములవాడపట్టణంలోనిరెడ్డిసంక్షేమ సంఘం,వేములవాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలోనిర్వహించినబోనాలమహోత్సవంలో రాష్ట్రప్రభుత్వ విప్, వేములవా డఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,పాల్గొనిఅమ్మ వా రిని దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.



# ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదాము

- భవిష్యత్తు ను కాపాడుదాము
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -20 (ప్రజాజ్యోతి) వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. వీబీజీ రాంజీ, తెలంగాణ పంచాయతీ రాజ్.. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రూపొందించిన తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తి చేయాలని ఆదేశించారు

## వేములవాడలోనిమహాత్మజ్యోతిబా పూలే, రెసిడెన్షియల్, విద్యాలయముతనిఖీచేసిన జిల్లాకలెక్టర్, గరిమాఅగ్రవాల్





## అదనపు కట్నం వేధింపులు.. కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితురాలు

-భర్త, కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

-కలెక్టరేట్ ఎదుట బైఠాయించి న్యాయం కోరిన మహిళ

## సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరిగేలా లక్ష్యంతో పనిచేయాలి

..వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - ఇల్లంతకుంట ఎస్సై




**ఇల్లంతకుంట, జూలై 20(ప్రజజ్యోతి)** రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజు మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక కార్యక్రమం (యాంటీ డ్రగ్ అబ్యూజ్ ప్రోగ్రామ్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ సిరిసిల్ల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను వివరించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు తీసుకునే వారి వివరాలు తెలిస్తే వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కవిద్యార్థి కూడా ఒక యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని, సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. పోలీసుల తనిఖీలు (రైడ్స్) నిర్వహించే సందర్భంలో పాటించాల్సిన భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే రహదారి భద్రత (రోడ్ సేఫ్టీ) పై మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు ప్రమాదాలను నివారించే జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో చట్టం) గురించి వివరిస్తూ, చిన్నారులపై జరిగే వేధింపులను వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం లెక్చరర్లు నయీముద్దీన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, కిషోర్, లక్ష్మణ్, జీవన్, శంకరయ్య, విజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్లో పెండింగ్ ఓటి పనులు పూర్తి చేయాలని వినతి

**చొప్పదండి, జూలై 20(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో పెండింగ్ ఓటి పనులు పూర్తి చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. గుమ్లాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధికి ఓ టి నిధులతో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, సాగునీటి కాలువల మరమ్మత్తు పనులు అత్యవసరమని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేయాలని, గ్రామస్తుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.



కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు కనకం శ్రీనివాస్, పెద్దల్లి శ్యామ్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, సంకరి మోహన్ యాదవ్, కడారి గంగరాజు, కొమ్ము మల్లేశం, చిర్ర రమేష్, సంధ్యవేణి రాయమల్లు, సందవేణి తిరుపతి పాల్గొన్నారు.

# ఏడో వార్డులో బస్తీ దవాఖానకు శంకుస్థాపన



## - ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు

**సుల్తానాబాద్, జూలై 20: (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఏడో వార్డులో రూ. 20 లక్షలతో నిర్మించనున్న బస్తీ దవాఖానకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దవాఖానకు బోర్‌వెల్, ప్రహరీతో పాటు ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 5 లక్షలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. సుగ్గంపల్లి, పూసాల, సుల్తానాబాద్ ప్రాంతాల్లో మహిళా భవనాల నిర్మాణానికి నిధులు అందిస్తానని, మహిళలకు స్థలం కేటాయించి భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్, గాజుల రాజమల్లు బాకం సాయికిరణ్ ప్రజాప్రతినిధులు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నీళ్లు ఇవ్వడంలో సర్కారు విఫలం

## -తక్షణమే డి-83, డి-86 కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలి

## -రైతుల సమస్యలపై బీజేపీ ఆగ్రహం



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 20 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలోని డి-83, డి-86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటితో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ విద్యుత్‌ను కూడా నిరంతరంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే డి-83, డి-86 కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతులకు అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం రమేష్, జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాస్, భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్, తూడి రవీందర్, మనోహర్, కొమ్మరిశెట్టి రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

## 'చలో కలెక్టరేట్'కు టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు

## జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా



**వేములవాడ, జులై, 20: ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తాము.

## అమ్మవారి కటాక్షం అందరి పై ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఆషాఢ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి.** అమ్మవారికటాక్షంఅందరిపైఉండాలనీ రాష్ట్ర ప్రభుత్వవిప్ఆది శ్రీనివాస్పేర్కొన్నార . ఆషాఢమాసంబోనాల ఉత్సవాలస ందర్భంగావేములవాడప ట్టణంలోనిౌెడ్డిసంక్షేమ సంఘం,వేములవాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలోని ర్వహించినబోనాలమహోత్సవంలో రాష్ట్ర ప్రభు త్వ విప్, వేములవాడఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,పాల్గొనిఅమ్మ వా రిని దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈసందర్భంగా విప్,మా ట్లాడుతూఅమ్మ వారికటాక్షంతోరాష్ట్రప్రజలుసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలుసమృద్ధిగా పండాల నిప్రా ర్థించారు. భక్తిశ్రద్ధ లతోనిర్వహిం చేఈ ఉత్సవాలున మాజంలోఐక్యతను,ఆధ్యాత్మికచైతన్యాన్నిపెంపొందిస్తాయనిఅన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, జూలై 20 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ పల్లెల ప్రగతి పైనే ఉంటుందని, నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు . గుమ్లాపూర్ గ్రామంలో మొదలు పెట్టిన ఓ టి కాలువల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లెగ్రామాల ప్రజల చిరకాల వాంఛ తీరబోతుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివా స్ రెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, చొప్పదండి మున్సిపల్ పాలక వర్గం, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ నాయకులు మండల లక్ష్మయ్య, గణపతి రెడ్డి, మండల మునిందర్, లింగాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5 మధ్యాహ్న భోజన క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

– ఆహార నాణ్యతపై చైర్మన్ పుల్కం రాజు ఆరా

– పేదలకు నాణ్యమైన ఆహారమే లక్ష్యం



**వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో పేద ప్రజలు, ప్రయాణికులకు కేవలం రూ. 5 లకే అందిస్తున్న మధ్యాహ్న భోజన క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వడ్డించే విధానాన్ని ఆయన స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహార రుచిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు . క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనం నిరంతరం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. పేద ప్రజలకు తక్కువ ధరలోనే అత్యంత నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యాంటీన్ నిర్వహణ తీరు, పరిసరాల పరిశుభ్రతను చైర్మన్ ఆరా తీశారు. ప్రజలకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు ఆరుతడి పంటలు వేయాలి

-- జిల్లా ఉద్యాన ఉ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ప్రజా జ్యోతి;** ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, పెద్దపల్లి జిల్లాలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన ఉ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచించారు. జిల్లాలో భూగర్భ జలాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని, రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయకుండా ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల వైపు మళ్లాలని ఆయన తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకునే వాతావరణ అనుకూల (జశ్రీఱఎఖ్వ =వంఱశ్రీఱవత్) పంటల్లో ఆయిల్ పామ్ ప్రధానమైనదని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక స్థిర ఆదాయం లభించడంతో పాటు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని వివరించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, పప్పుధాన్యాలు మరియు ఇతర స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా స్వల్పకాలిక కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ బెండ, అలసంద, మిరప, టమాట, చిక్కుడు, మునగ వంటి పంటలు ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా మంచి ప్రత్యామ్నాయాలుగా ఉంటాయని సూచించారు. అయితే అరటి, బొప్పాయి, సొరకాయ, బీరకాయ, కాకరకాయ, పొట్లకాయ వంటి అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును ఈ సీజన్‌లో వీలైనంత వరకు నివారించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ విధానాలను అనుసరించాలని, తద్వారా 40--60 శాతం వరకు నీటిని ఆదా చేయడంతో పాటు పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అవసరమైన చోట స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థలను కూడా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలని సూచించారు. అలాగే పంట పొలాల చుట్టూ ఎత్తుగా పెరిగే చెట్లు లేదా మొక్కలను పెంచకుండా ఉండడం వల్ల పంటలకు తగినంత సూర్యరశ్మి, గాలి అందడంతో పాటు నీటి పోటీ కూడా తగ్గుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు ఆయిల్ పామ్, కూరగాయలు, పూల పంటలు, పసుపు సాగుతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థలు, మల్చింగ్ వంటి పథకాలపై సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పూర్తిగా వినియోగించుకొని, నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ, ఎల్ నినో పరిస్థితులను విజయవంతంగా ఎదుర్కొని అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన ఉ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ కోరారు.

## మహిళా సంఘాలతో డిజిటల్ లావాదేవీలపై సమీక్షా సమావేశం

– సర్పంచ్ ఎలుక ఆంజనేయులు



**తిమ్మాపూర్,జులై 20 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట,గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నగదు రహిత లావాదేవీల వల్ల డబ్బు భద్రంగా ఉండటంతో పాటు, ఇతరులు మీ పేరున మీకు తెలియకుండా లోన్ తీసుకోవటం జరగదాని ఉన్న చోటునుండే మీ లావాదేవీలు జరుపవచ్చు సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. బ్యాంకు ఖాతాలు, ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలను సురక్షితంగా వినియోగించాలని, ఎవరితోనూ తమ ఎటిఎం పిన్, ఓటీపీ లేదా బ్యాంకు వివరాలను పంచుకోవద్దని మహిళలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నందున ప్రతి మహిళ తన బ్యాంకు ఖాతాతో డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మహిళా సంఘాలు పొదుపును మరింత పెంచుకుని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబాలతో పాటు గ్రామాభివృద్ధికి కూడా తోడ్పాటుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, మరియు ముక్కిస లింగారెడ్డి, పండుగ సంపత్ మండల సిఆర్పి సరళ, సి. ఏ చెక్కబండి శ్రీలత, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగాలకుమూలం-కలుషిత నీరు

## – వికుర్తి. లక్ష్మీనారాయణ. ప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి.** వేములవాడ న్యూ అర్బన్ కాలని లోని అంగన్వాడి కేంద్రం – 2 (అంగన్వాడి టీచర్ పులి శారద)కు వాటర్ క్యాన్ మరియు డస్ట్ బిన్ లను స్థానిక ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " వర్షాకాలంలో విద్యార్థులు వర్షపునీటిలో, ఇసుకలో ఆడడం వలన విద్యార్థుల చేతిలో మరియు గోర్ల మధ్య అనేకమైనటువంటి సూక్ష్మక్రియములు చేరే అవకాశం ఉంటుందని, చిన్నపిల్లలు గ్లాసుతో బిందెలోని నీటిని తాగడానికి చేతిని ముంచడం ద్వారా చేతి గోర్లలోని సూక్ష్మక్రములు, బ్యాక్టీరియా నీళ్లలో చేరి కరిషితమై విద్యార్థులందరూ అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని, నల్లా ద్వారా తాగునీటిని తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చునని, విద్యార్థులు భోజనానికి ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులను కచ్చితంగా శుభ్రం చేసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకంలో వడ్డించే ఆహారం పోషకాలు కలిగి ఉండి, పరిశుభ్రమైన వాతావరణం లో తయారవుతుందో లేదో తనిఖీ చేసుకోవాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా గోర్లు కత్తిరించుకోవాలని, ఉతికిన శుభ్రమైన దుస్తులను ధరించాలని, పాఠశాల ఆవరణలో మరియు తరగతి గదిలో చెత్తను ఎప్పటికప్పుడు డస్ట్ బిన్ లో వేయాలని, దోమలు, ఈగలు వాలకుండా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేద సంస్కృతి పరిరక్షణకు వేములవాడ రాజన్న ఆలయం మరో ముందడుగు

### -- వేద పరీక్షలు, మూడు రోజుల వర్ణయాగానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆహ్వానం



**వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి.** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు .ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ జూలై 21 నుంచి జూలై 26, 2026 వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో నిర్వహించబడనున్నాయి. దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారాయణం, మంత్రోచ్చారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నార ు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు జూలై 30, 2026 నుంచి ఆగస్టు 1, 2026 వరకు మూడు రోజుల పాటు "వర్ణయాగం"ను ఘనంగా నిర్వహించనున్నారు. వేదోక్త విధానంలో నిర్వహించే ఈ మహాయాగం ద్వారా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురవడం, పాడిపంటలు సమృద్ధిగా పండడం, దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించను న్నారు. వర్ణయాగం వేద సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడే విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించబడుతోంది. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆలయ అధికారులు ఈరోజు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్, ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు కలిసి కార్యక్రమాల వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, వేద పరీక్షలు వర్ణయాగం వంటి కార్యక్రమాలు వేద సంస్కృతి పరిరక్షణకు, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

## డబుల్ బెడ్రూమ్ ల పనులు పూర్తి చేయాలని ఏం పి డి ఓ కార్యాలయం ముందు నిరసన



**ఇల్లంతకుంట జూలై 20(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ యువజన సంఘాల అధ్యక్షులు బేంద్రం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు ఈ సందర్భంగా బేంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ. మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నీటి సరఫరా, డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంకులు, తలుపులు, కిటికీలు వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటికీ పూర్తి కాలేదని నాయకులు ఆరోపించారు. పనులు పూర్తికాకపోయినా ఏడాది క్రితమే 40 మంది లబ్ధిదారులకు పట్టా ప్రొసీడింగ్స్ అందజేశారని, కానీ ఇప్పటి వరకు గృహ ప్రవేశాలకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. దీంతో లబ్ధిదారులు అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి వచ్చే స్థానిక ఎమ్మెల్యేకు ఈ అసంపూర్తి ఇళ్లు కనిపించడం లేదా అంటూ ప్రశ్నిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బేంద్రం తిరుపతిరెడ్డి బొల్లారం ప్రసన్న రాంసాగర్ అనిల్ భూమల్ల ప్రశాంత్ చింటూ చందు శ్రీనివాస్ కృష్ణ పాల్గొన్నారు

## కనగర్తి లో ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఆవిర్భావ వేడుకలు



**కోనరావుపేట:జూలై.20(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలంలోని కనగర్తి బ్యాంక్ ఆఫ్ బరోడాలో 119 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యాంక్లోసోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్యాంక్ ఆవిర్భావ కర్తమహరాజా సాయాజీరావు గైక్వాడ్ చిత్రపటానికి మేనేజర్ సోహాన్‌కార్తీక్,పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సేవలుఅందిస్తున్నామన్నారు. కనగర్తితో పాటు చుట్టు పక్కల గ్రామాలప్రజలు బ్యాంక్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడవ్, క్యాషియర్ పులి ప్రకాశ్,క్లర్క్ రాకేష్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు..

## అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా బూతు లెవల్ ఏజెంట్లు పనిచేయాలి

### ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి

### పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు





**కోనరావుపేట, జూలై .20(ప్రజాజ్యోతి)** కొనరావు పేట మండలంలోని సుద్దాల, మంగళపల్లి, పల్లిమక్త, నాగారం, కనగర్తి, పల్లె నిజామాబాద్ గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు సోమవారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు విజయ జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ వితరణ



**ఎల్లారెడ్డిపేట జూలై 20 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం కీర్తిశేషులు మార్పు విజయ జ్ఞాపకార్థము ఆమె భర్త మాజీ ఎంపీపీ మార్పు రాజిరెడ్డి వారి కుటుంబ సభ్యులు పాఠశాలకు వాటర్ ప్లాంట్ ను బహుకరించారు పలువురికి ఆదర్శంగా నిలిచారు అట్టి వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ హరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు వార్డ్ మెంబర్స్ పాలకవర్గ సభ్యులు కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు

## బండలింగంపల్లిలో దినచర్య నోటుబుక్కుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట జూలై 20 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని బండ లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పాఠశాలలో బలోపితం చేసే దశగా పదవ తరగతి విద్యార్థులకు 40 డైరీ లను బండ లింగంపల్లి గ్రామానికి చెందిన బైరగోని బాలగౌడ్ అందించారు. విద్యార్థులు డైరీలో విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు మరియు సంతకం టీచర్ ఉంది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా హోం వర్క్ చేయాలనే ఉద్దేశంతో ఈ డైరీలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెచ్ఎం టీచర్స్ మరియు మాజీ ఎంపీటీసీ పరశురాం రెడ్డి మాజీ కోఆప్షన్ నెంబర్ తడకల స్వామి మాజీ ప్రైవేట్ స్కూల్ చైర్మన్ కొండ చందర్ కొండ దేవి రెడ్డి కనివేది ఎల్లం యాదవ్ పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదాము

- భవిష్యత్తును కాపాడుదాము
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -20 (ప్రజాజ్యోతి)** వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. వీబీజీ రాంజీ, తెలంగాణ పంచాయతీ రాజ్.. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రూపొందించిన తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నేపథ్యంలో వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తును కాపాడుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి జయశ్రీ, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

– అమరజ్యోతి భవన్‌లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతిపత్రం

**ఇల్లందకుంట(ప్రజాజ్యోతి)జూలై 20:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎక్కటి సంజీవరెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అమరజ్యోతి భవన్‌లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డికి పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం విశేష సేవలందించారని, వారికి తగిన గౌరవం, సంక్షేమం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. వినతిపత్రంలో ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారులను అధికారికంగా గుర్తించి గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ఉచిత బస్ పాస్‌లు మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు రూ.25 వేల పెన్షన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకు తగిన



ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లోనూ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరారు. హైదరాబాద్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ అమరవీరుల స్మారక భవనాన్ని నిర్మించి, ఉద్యమ చరిత్రను భావితరాలకు చాటిచెప్పే విధంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ వినతిపత్రాన్ని స్వీకరించి, ఉద్యమకారుల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడేడ్ల కుమారస్వామి చిన్న కోమటిపల్లి సర్పంచ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరే రమేష్ రెడ్డి, టౌన్ ఇన్‌చార్జ్ మద్దూరి శంకరయ్య, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, దారుముల సదానందం, రాజేందర్, రవీందర్, సంపత్, స్వామి తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

: జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష

..ప్రభుత్వ ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరిగేలా లక్ష్యంతో పనిచేయాలి

..వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-20 ప్రజా జ్యోతి;** సీజనల్ వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సిజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పడతాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ప్రతి ఆశా కార్యకర్త కనీసం 30 ఇళ్లను సందర్శించి దోమల నివారణ, పరిశుభ్రత, నీటి నిల్వల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆశా కార్యకర్తల పనితీరును సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో క్రాస్ వెరిఫికేషన్ చేసి కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందో లేదో నిర్ధారించాలని ఆదేశించారు. పెద్దపల్లి, రామగుండం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ రోగుల సంఖ్య అధికంగా ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీలు) ఓపీ సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. పీహెచ్‌సీ లలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా జిల్లా ఆసుపత్రులపై ఉండే రోగుల ఒత్తిడిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల శాతాన్ని



85 శాతానికి పెంచే లక్ష్యంతో పనిచేయాలని, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హెచ్‌పీవీ (హ్యూం) టీకాల స్వీకరణను పెంచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని, ఎన్‌సీడీ (చీజణ) కార్యక్రమం కింద అవసరమైన మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పవిత్ర, సంబంధిత డాక్టర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

## – జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ప్రజా జ్యోతి;** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్జుల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్, తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్, రంజిత్, జైపాల్, ఇబ్రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి టాటా ఏఐఏ రూ.4.5 కోట్ల జీవిత బీమా అందజేత

**కరీంనగర్ టౌన్, జులై 20(ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ. 4. 5 కోట్ల భారీ బీమా పరిహారం అందజేసింది. శ్రీకాంత్ తల్లి, నామినీ అయిన పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి. వినోద్, ఇతర ప్రతినిధులు గురువారం ఈ చెక్కును పంపిణీ చేశారు. కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ నవంబర్ 2024లో ఏటా రూ. 70 వేల ప్రీమియంతో టాటా ఏఐఏ సంస్థలో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. డిసెంబర్ 2025లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా, సంస్థ వేగంగా స్పందించి క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేసింది. జీవితంలో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో దోహదపడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా రక్షణ లభించే ఇలాంటి పాలసీలు ప్రతి కుటుంబానికి అవసరమని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బీమా రక్షణ కల్పించుకోవాలని సూచించారు. ఉచిత కన్సల్టేషన్.. ఉపాధి అవకాశాలుఈ సందర్భంగా సీనియర్ బిజినెస్ అసోసియేట్ లీడర్ మల్లారపు పుష్ప మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో కుటుంబాన్ని ఆదుకునేలా హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలని, సరైన పాలసీల ఎంపిక కోసం 9491679493 నెంబర్ ద్వారా ఉచితంగా సంప్రదించవచ్చని తెలిపారు. బీమాపై సరైన అవగాహన కల్పించడంతో పాటు, ఉన్న ఊరిలోనే ఉపాధి పొందేందుకు దేశ వ్యాప్తంగా నియమాలు చేపట్టి కొత్త ఇన్సూరెన్స్ అడ్వైజర్లకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. బిజినెస్ అసోసియేట్ ఏజెన్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల భర్తీ ప్రక్రియ కూడా జరుగుతోందని, ఆసక్తి గలవారు ఆన్‌లైన్ లింక్ (https://mallara-pupushpa.tataaiapartner.com?tidRgvuiu ) ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలు పొన్నం విజయ, మేనేజింగ్ పార్ట్‌నర్ కే. నరేందర్ రావు, బ్రాంచ్ మేనేజర్లు కే. వీరస్వామి, కే. ఆదర్శ్, బీఏఎంలు బి. చంద్రశేఖర్, వి. శ్రీకాంత్, ఆర్. నవీన్, ఆర్. విజయ్, సీనియర్ బ్రాంచ్ ఆపరేషన్స్ జే. మహేందర్, ట్రైనర్ డి. వెంకటేష్ వర్మ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేధింపులు.. కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితురాలు

-భర్త, కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

-కలెక్టరేట్ ఎదుట బైఠాయించి న్యాయం కోరిన మహిళ



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 20 ప్రజా జ్యోతి:** అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి ఇంటి నుంచి వెళ్లగొట్టారని ఆరోపిస్తూ భర్తతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాకు చెందిన భజ్జురి రేఖలత సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపల్లికి చెందిన రేఖలతకు భీమారం ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్‌తో వివాహం జరిగింది. పెళ్లైన కొంతకాలం వరకు దాంపత్య జీవితం సజావుగానే సాగినప్పటికీ, అనంతరం అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, ఆయన కుటుంబ సభ్యులు శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. గతంలో ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పెద్దల సమక్షంలో జరిగిన పంచాయితీలో ఇకపై సక్రమంగా చూసుకుంటానని భర్త హామీ ఇచ్చాడని తెలిపారు. అయితే ఆ హామీని నిలబెట్టుకోకుండా ఇంటికి తీసుకెళ్లకుండా వాట్సాప్ సందేశాలు, నోటీసుల ద్వారా వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. అలాగే తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను తీసుకుని, తనపై భౌతిక దాడులకు పాల్పడ్డాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక ఆధారం లేకుండా పెద్దపల్లిలో అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని రేఖలత తెలిపారు. భర్త, ఆయన కుటుంబ సభ్యులు తోటి కోడలు, బావల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# సింగిల్ విండో చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ,జూలై 20 (ప్రజా జ్యోతి):** చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ గా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. చైర్మన్ గా శ్రీనివాసరెడ్డి తో పాటు డైరెక్టర్లుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, చంద్రయ్య, పద్మ, తిరుపతి రెడ్డి, సత్యం, గణపతి రెడ్డి, లక్ష్మి ,రాజయ్య, గాండ్ల రాజయ్య, కనకయ్య, కృష్ణారెడ్డి ,దేవదాస్ నియమితులయ్యారు. కాగా చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు సోమవారం రాత్రి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బిజెవైయం జిల్లా అధ్యక్షులు గా సంగ నరేష్



**చొప్పదండి, జూలై 20 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు గా చొప్పదండి పట్టణానికి చెందిన సంగ నరేష్ నియమితులయ్యారు. సంగ నరేష్ గతం లో విధ్యార్థి నాయకునిగా అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్ లో పనిచేస్తూ, అస్సాం రాష్ట్రం లో ఏబీవీపీ లో పనిచేసిన ఆయన తర్వాత బిజెపి లో చాలా చురుకుగా పనిచేసారు. జిల్లా బిజెపి నరేష్ పనితీరును గుర్తించి బిజెవైయం జిల్లా అధ్యక్షుని గా నియమించింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి కరీంనగర్ జిల్లా రథ సారథి శ్రీ గంగాడి క్రిష్ణా రెడ్డి,బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యుటి మేయర్ సునిల్ రావు,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యధర్శులు మాడ వెంకట్ రెడ్డి , తాళ్ళపెల్లి శ్రీను,బత్తుల లక్ష్మినారాయణ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ప్రభుత్వ విప్





వేములవాడ,జులై,20:ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం లోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్. ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.చందుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు రూ.12.59 లక్షలు.మొత్తం 45 మంది లబ్ధిదారులకు రూ.12.59 లక్షల ఆర్థిక సహాయం అందించి, ఆపదలో ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా కల్పించారు.

## నేడు మూడు గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేత

ధర్మారం,జూలై20(ప్రజా జ్యోతి న్యూస్):రచ్చపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది.నందిమేడారం నూతన సబ్‌స్టేషన్‌కు సంబంధించిన లైన్ మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూలై 21, 2026 మంగళవారం మధ్యాహ్నం 1:30గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సమయంలో సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా మాత్రమే అందుబాటులో ఉంటుందని, త్రీఫేజ్ సరఫరాపై ఆధారపడే మోటార్లు,వ్యవసాయ పంపు సెట్లు,పరిశ్రమలు తదితర విద్యుత్ పరికరాలు పనిచేయవని పేర్కొన్నారు.మరమ్మత్తు పనులు సజావుగా పూర్తయ్యేందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఖిలవనపర్తి అదనపు సహాయక ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.మరమ్మత్తు పనులు పూర్తయిన అనంతరం సాధారణ విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.

## కోరపల్లి శివాలయ ట్రస్ట్ బోర్డుకు దరఖాస్తుల ఆహ్వానం



జమ్మికుంట, జూలై20 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం కోరపల్లి పురాతన శ్రీ శివాలయానికి ఐదుగురు సభ్యులతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్ నోటిఫికేషన్ జారీచేశారు.. ఆసక్తి గల అర్హులైన వారు నోటీసు వెలువడిన 20 రోజుల్లోపు నిర్దేశిత ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దరఖాస్తులను వరంగల్ డిప్యూటీ కమిషనర్ లేదా కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ కార్యాలయాల్లో సమర్పించవచ్చని తెలిపింది. కోరపెల్లి శివాలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫిషరీష్ మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగళి రాకేష్ ముదిరాజ్ గతంలో మంత్రులకు వినతి పత్రం అందించగా దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేయడంపై అధికారులకు మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## రంగరావుపల్లి గ్రామం ఆదర్శం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

గంగాధర జూలై 20: (ప్రజా జ్యోతి) గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని సర్పంచులు అన్ని గ్రామాలలో 100 శాతం సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. గంగాధర మండలం మధుర నగర్ లో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం రంగరావుపల్లి గ్రామంలో 100% సర్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన సర్పంచ్ దాసరి శంకరయ్యను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందించారు. గ్రామంలో సర్ కార్యక్రమం పూర్తి చేయడంలో సహకరించిన బిఎల్ఓ దోమకొండ మౌనిక, వార్డ్ సభ్యులు జక్కుల ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది మచ్చ మహేశ్వరి, దోమకొండ శ్రీనివాస్, ల సేవలను సర్పంచ్ దాసరి శంకరయ్య గుర్తించి, అభినందించారు. గ్రామ పాలకవర్గం మరియు సిబ్బంది సహకారాలు, సమన్వయం ఏర్పరచుకొని గ్రామంలో సర్ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము పాల్గొన్నారు.



# సర్ తోనే ఓటర్ గా గుర్తింపు

- చొప్పదండి నియోజకవర్గంలో 80% సర్ ప్రక్రియ పూర్తి.
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఫారాన్ని సమర్పించాలి.
- సర్ ప్రక్రియలో ప్రజలు బిఎల్వోలకు సహకరించాలి.
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర జూలై 20: (ప్రజా జ్యోతి) సర్ తోని ఓటరుగా గుర్తింపు పొందడానికి అర్హత సాధించవచ్చు అని, చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే 80% సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ లో సోమవారం స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ( సర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికలతో మాట్లాడి సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. బిఎల్వోల ద్వారా ఇప్పటికే గ్రామాల్లో ఎనీమరేషన్ ఫారాలను అందజేసినట్లు తెలిపారు. ప్రజలు సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను నింపి బిఎల్వో లకు సహకరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సర్ ప్రక్రియలో పాల్గొని, ప్రజలకు, బిఎల్ఓ సహకరించాలని సూచించారు. మరణించిన వారి, డబుల్ ఓట్లను తొలగించడానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాము,ఎమ్మార్వో రజిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య,గునుకొండ బాబు, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య,లింగాల లింగయ్య,పడాల రాజన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెల్మ క్రిష్ణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ధీకొండ మధు,గుజ్జుల బాపు రెడ్డి,పడితపల్లి కిషన్,కోల ప్రభాకర్,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,రోమాల రమేష్, కర్ర బాపు రెడ్డి,రాచమల్ల భాస్కర్,బైరిశెట్టి సంపత్,వేముల అంజి ,చిరుత రమేష్,మెర్గ కొండయ్య,దాతు అంజి,పెంచాల చందు,కోలేపాక మల్లేష్ ,ఉప్పుగండ్ల మోహన్ రెడ్డి,ఉప్పుగండ్ల రామ్ రెడ్డి,పౌల్,రేండ్ల రాజి రెడ్డి,జుర్రు పరశురాం,చిందం రాజు,దులం అంజయ్య,గడ్డం అంజయ్య,జారతి సత్తయ్య,శనిగరపు నర్సయ్య,గంగాధర శ్రీకాంత్,తూము రాజు,దూలం వీరేశం,ఆకుల అంజన్న,గుడి ప్రవీణ్ రెడ్డి,ఏమిరెడ్డి నాగేందర్,గుండవేని తిరుపతి,పిట్టల కమలాకర్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వేములవాడలోనిమహాత్మజ్యోతిబాపూలే,రెసిడెన్షియల్,విద్యాలయముతనిఖీచేసిన జిల్లాకలెక్టర్,గరిమాఅగ్రవాల్

వేములవాడ,జూలై,20:ప్రజా జ్యోతి.వేములవాడ పట్టణం లోని మహాత్మ జ్యోతిభా పూలే రెసిడెన్సియల్ విద్యా లయం లో సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆకస్మికంగాతనిఖీచేశారు.విద్యార్థు లుతరగతులకు రోజూ హాజరు కావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ముందుగాకిచెన్లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధంచేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశా రు. ఈసందర్భంగాపదోతరగతివిద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థు లు అందరూ రోజూ తరగతులకు హాజ రు కావాలని సూచించారు. ప్రణాళిక ప్ర కారం చదవాలని, గత ప్రశ్నపత్రాలు సా ధన చేయాలని పేర్కొన్నారు. ప్రతివిద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. రోజు తీరిక సమ యంలో ఆటలు ఆడాలనిసూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తిన కముందు తిన్న తర్వాత చేతులు కడు క్కోవాలని తెలిపారు.



# నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు

## – కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఇమ్రాన్ విమర్శ



**జమ్మికుంట, జూలై20 ( ప్రజాజ్యోతి ) :** నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకత్వానికి లేదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో టీజీపీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యం, కోర్టు వివాదాలు, నిరుద్యోగ భృతి అమలులో వైఫల్యం వంటి అంశాలతో లక్షలాది మంది నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ప్రవళిక, సునీల్ నాయక్ వంటి నిరుద్యోగుల ఆత్మహత్యలు రాష్ట్రాన్ని కలచివేశాయని, వాటికి అప్పటి ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రవళిక ఆత్మహత్య ఘటనపై అప్పటి మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగించాయని విమర్శించారు. ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో జరిగిన అవకతవకల కారణంగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తు చేస్తూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కొత్త జోనల్ వ్యవస్థ అమలు, గురుకుల పాఠశాలలను తగిన భవనాలు లేకుండానే నిర్వహించడం, విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల జాప్యం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వంటి అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. అలాంటి పాలన సాగించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నిరుద్యోగుల సంక్షేమంపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ముందు తమ పాలనలో జరిగిన ఘటనలకు ప్రజలకు సమాధానం చెప్పాలని మహ్మద్ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.

# వర్షాభావం వేళ ఆరుతడి పంటల సాగే ఉత్తమ మార్గం: యువ రైతు హరీష్ వర్మ



**వీణవంక, జూలై 21 (ప్రజాజ్యోతి )** ఎల్ లినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తగ్గిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని యువ రైతు హరీష్ వర్మ అప్పని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ, ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న సాగు ఖర్చులు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాను తన వ్యవసాయ భూమిలో పెసర పంటను సాగు చేసినట్లు తెలిపారు.

రైతులు సంప్రదాయ పంటలపై మాత్రమే ఆధారపడితే నష్టాలు తప్పవని, పెసర, కంది, మినుము వంటి ఆరుతడి పంటలు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమని పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం సూచనలతో సరిపెట్టకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు అందించడంతో పాటు ఆరుతడి పంటలకు గిట్టుబాటు ధర, మార్కెట్ భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం లాభసాటిగా లేకపోయినా దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వం విస్మరించకూడదని, వర్షాభావ పరిస్థితులను యుద్ధ ప్రాతిపదికన ఎదుర్కొంటూ రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. రైతులు కూడా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని హరీష్ వర్మ అప్పని పిలుపునిచ్చారు.

## ఇరవై ఏళ్లైనా పాఠశాల జ్ఞాపకాలను పదిలం చేసిన పూర్వ విద్యార్థుల కలయిక



**రామగిరి, జూలై 20 (ప్రజాజ్యోతి) :** పాఠశాల రోజుల్లో ఏర్పడిన అనుబంధాలు కాలగమనంలోనూ చెదరిపోవని రామగిరిలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మరోసారి నిరూపించింది. సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ స్కూల్‌లో 2005--06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, తమ గురువులతో దాదాపు ఇరవై ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఆనందోత్సాహాల మధ్య ఆత్మీయంగా గడిపారు. పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సహచరులతో సరదాగా ముచ్చటించిన పూర్వ విద్యార్థులు, తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువులు సైతం తమ శిష్యులు ఎన్నేళ్ల తర్వాత కూడా అదే ఆప్యాయతతో కలిసి రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమ్మేళనాలు గురు--శిష్యుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పాత స్నేహాలను పునరుద్ధరిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం గురువులు, పూర్వ విద్యార్థులు కలిసి జ్ఞాపిక ఫొటోలు దిగుతూ చిరస్మరణీయ క్షణాలను పదిల పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయురాలు నాగ శ్రీలక్ష్మి, గణిత ఉపాధ్యాయురాలు శిరీష, హిందీ ఉపాధ్యాయురాలు లక్ష్మి, పరిపాలనా విభాగానికి చెందిన సరోజ, శారీరక విద్య ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్, తెలుగు ఉపాధ్యాయుడు రామ్‌రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. హిమవర్ష ఠాకూర్, పంజాల అవినాష్, పరపెల్లి వంశీ, ప్రియాంకతో పాటు 2005--06 బ్యాచ్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

# తపాలా పొదుపు పథకాలపై అవగాహన సదస్సు



**జమ్మికుంట, జూలై20 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో తపాలా శాఖ చిన్న మొత్తాల పొదుపు పథకాలు, తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, ప్రధానమంత్రి సురక్ష, జీవన్ జ్యోతి బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువ శాస్త్రవేత్తలు, వ్యవసాయ క్షేత్ర సహాయకులకు పథకాల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్తలు వెంకటేశ్వరరావు, ప్రశాంతి, పోస్టల్ సిబ్బంది వినయ్, వైష్ణవి పాల్గొన్నారు.

# ఢిల్లీ పోలీసుల విద్యార్థులపై ధమన కాండను ఖండిస్తున్నాం ;

### కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలి

### ; ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం



**రాజశేఖర్ గౌడ్ ; కొత్తపల్లి/ జూలై 20, (ప్రజా జ్యోతి)** ఢిల్లీ పోలీసులు విద్యార్థులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు న్యాయబద్ధంగా శాంతియుతంగా ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అమానుష లాఠీ ఛార్జ్ చాలా బాధాకరమని అన్నారు. ప్రజాస్వా మ్యంలో నిరసన హక్కు భారత రాజ్యాంగం యొక్క ప్రాథమిక హక్కు అని దాన్ని హరించే ప్రయత్నం చేయడం బాధాకరమని అన్నారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని అక్రమంగా విద్యార్థులను నిర్బంధించిన వారిని తక్షణమే విడుదల చేయాలి విద్యార్థి నాయకులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి అని కోరారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రవ ుంలో నాయకులు వంశీ, వేణు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు క్వింటాళ్ల పిడీఎస్ బియ్యం స్వాధీనం..

### – ఒకరిపై కేసు నమోదు

**ధర్మారం, జూలై 20(ప్రజాజ్యోతి):** ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణా) ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ట్రాలీ ఆటోను సివిల్ సప్లై అధికారి మిర్యాల వెంకటరాజు సోమవారం ఉదయం తనిఖీ చేసి పట్టుకున్నారు. ఆటోలో మొత్తం 9 బస్తాల ప్రభుత్వ బియ్యం, సుమారు 3 క్వింటాళ్లు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆటోను నడుపుతున్న వ్యక్తి వివరాలు సేకరించగా, అతను రాజారాంపల్లి గ్రామానికి చెందిన చింతల రాజుగా గుర్తించారు. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారి మిర్యాల వెంకటరాజు ఫిర్యాదు మేరకు ధర్మారం పోలీసులు చింతల రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మల్యాల లో ఉద్రిక్తంగా మారిన రాస్తారోకో

– బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జీవరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు





**మల్యాల,జులై 20,ప్రజాజ్యోతి:** వరద కాలువ నీటిని విడుదల చేసి రైతుల పంటలకు నీరు అందించాల్సిందిగా కోరుతూ బిఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన మల్యాల లో రాస్తారోకో ఉద్రిక్తంగా మారింది. రాస్తారోకో లో పాల్గొంటున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు రైతాంగానికి సంఘీభావం తెలపటానికి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి జగిత్యాల నుండి బయలుదేరగా డాక్టర్ వి ఆర్ కె కాలేజ్ వద్ద ఆయనను పోలీసులు నిలువరించారు. దొంగలమర్రి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బిఆర్ఎస్ శ్రేణులు రహదారి పైకి రావడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ఎంత చెప్పినా వినకపోవడంతో పోలీసులకు జీవన్ రెడ్డికి మధ్య వాగ్వాదం నెలకొంది. రోడ్డుపై బైఠాయించిన జీవన్ రెడ్డిని చివరికి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్ ను పోలీస్ లు నియంత్రించి వాహనాలను సజావుగా ప్రయాణించేలా చూసారు .

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మచ్చ నారాయణకు సన్మానం



**రాయికల్,జూలై 20 (ప్రజా జ్యోతి)** బీజేపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ నారాయణను పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో లభించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాయికల్ పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనరపు భూమేష్, బన్న సంజీవ్ తదితరులు పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన మచ్చ నారాయణకు అభినందనలు తెలిపారు.

## సింగిల్ విండో .40 సంవత్సరాల వ్యవస్థలో. దళితులకు దక్కని చైర్మన్ గిరి. ఈసారైనా దళితులకు కేటాయించాలి.




**కాల్వ శ్రీరాంపూర్ జూలై 20 (ప్రజా జ్యోతి))** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. రైతుల సంక్షేమం కొరకు సుమారు 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వ్యవస్థ లో. నాటినుండి నేటి వరకు. సింగిల్ విండో చైర్మన్ పదవికి దళిత చైర్మన్ కాలేదని పలువురు దళిత సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 19౭7 సంవత్సరంలో వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎన్నికల ద్వారా చైర్మన్ గిరిని ఎంపిక చేసేవారు .మొట్టమొదటిగా చైర్మన్గా మల్యాల గ్రామానికి చెందిన పొన్నమనేని రంగారావు అధ్యక్షుడిగా కొనసాగారు. ఆ తర్వాత గంగారం గ్రామానికి చెందిన లాల్ రెడ్డి. పెగడపల్లి గ్రామానికి చెందిన సుముఖం రవీందర్ రెడ్డి. ప్రస్తుతం మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి .చిన్న రా తు పల్లి గ్రామానికి చెందిన. చదువు రామచంద్ర రెడ్డిలు అధ్యక్షులుగా కొనసాగారు. అగ్రకు లాల వారే అధ్యక్షులుగా కొనసాగారు. తప్ప దళితుడు ఒక్కసారి సైతం అధ్యక్షుడుగా కొనసాగలేదు. దీనికి ఎన్నికల్లో పోటీ చేసి గెలి సే ఆర్థిక స్తోమత లేక బరిలో ఉండలేకపోయామని పలువురు దళిత నాయకులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యక్ష పదవి పెద్ద రాజకీయ నాయకుడిగా వ్యవస్థలో కొనసాగుతుంది .ఈ పదవికి ప్రజల్లో మనుగడ పెరిగింది. ప్రస్తుతం నామినేట్ పదవి కావడంతో పలువురు దళితులు నాకైతే బాగుండని ఆశ భావం వ్యక్తం. చేస్తున్నారు .అధిష్టాన వర్గం దళితుల దుస్థితిని అర్థం చేసుకొని. దళితునికి అధ్యక్ష పదవి కేటాయించాలని. పలువురు దళితులు. దళిత సంఘాల నాయకులు. కోరుతున్నారు. అధిష్టాన వర్గం అధ్యక్ష పదవి దళితుడికి కేటాయించు నో. ఉన్నత వర్గాలకు కేటాయించు నో. వేచి చూడాల్సిందే.

## కట్టరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

– ప్రభుత్వ వైద్యంపై పేదల నమ్మకాన్ని నిలబెట్టాలని వైద్యులకు సూచన



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 20 (ప్రజా జ్యోతి ):-**
కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు సోమవారం కట్టరాంపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పరిస్థితులను, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో సునీల్ రావు స్వయంగా మాట్లాడి.. వారికి అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారు, ప్రధానంగా ఎలాంటి అనారోగ్య సమస్యలతో వస్తున్నారు అనే వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసులలో డెంగ్యూ, మలేరియా, కుక్క కాట్లు, కోతి కాట్లు ఇతర వైరల్ జ్వరాల తీవ్రత ఏ విధంగా ఉందని ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు తక్షణమే సరైన చికిత్స అందించాలని సూచించారు. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ వైద్యంపై ఎంతో నమ్మకంతో ఇక్కడికి వస్తారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రి నిర్వహణలో గానీ, వైద్య సేవలు అందించడంలో గానీ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆయన వైద్యులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేలా భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన సేవలు కొనసాగించాలని సునీల్ రావు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సాయిరాజ్, వైద్య సిబ్బంది సాగర్, పావని, శ్వేత , సుమతి, చల్మెడ హాస్పిటల్ ట్రైని డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మం--పర్యావరణం రెండింటికీ అండగా వృక్షార్పణ



**రాయికల్, జూలై 20 (ప్రజా జ్యోతి)** విశ్వ హిందూ పరిషత్--బజరంగ్ దళ్ రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బజరంగ్ దళ్ సేవా సప్తాహ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపేట, మూటపెల్లి, వడ్డెర కాలనీ (శివాజీ నగర్) గ్రామాల్లో వృక్షార్పణ చేపట్టారు. కొత్తపేటలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయం, మూటపెల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, వడ్డెర కాలనీలోని శివాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్తపేట సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, మూటపెల్లి సర్పంచ్ సంగెం కీర్తన--రమేష్, ఉపసర్పంచ్ బోడ రాజ్‌కుమార్, వడ్డెర కాలనీ సర్పంచ్ బోదాస్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బోదాస్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్, వార్డు సభ్యులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే వృక్షార్పణను ఉద్యమంగా కొనసాగించాలని పేర్కొన్నారు.